నాకాధిష్ఠరణీజనుల్సకల సౌఖ్యావాప్తి రాణింపఁగన్.

క. గొబ్బూరివంశమణిహా
న్నిబ్బరగండఁడగు నోబ నృపవరుసుతయా
నబ్బింగారమ్మనుమద
నుబ్బుచుఁ బెదవేంకటపతి యొనరవరించెన్.

క. అతని సహోదరుఁడబ్జా
హితకుల కలశాబ్ధిపూర్ణహిమరుచి బుధస
మ్మతమతియాచినవేంకట
పతిగుణతతినుతి కలవియె ఫణిపతికైనన్.

సీ. ఒకనాఁడు చినవేంకటోర్వీశ్వరుఁడు విరూ
పాక్షసేవాసక్తి నచ్చటికిని
నరిగిక్రమ్మఱఁద్రోవ యందొకచో యెడరామ
సుత్రాముఁడును బొడచూపినట్లు

* According to the Mackenzie MSS. quoted by Nelson in his Manual of the Madura Country, a Dalavāi Kumarayya of Mysore figures among those that laid siege to Trichinopoly along with Sivaji and Venkaji, his brother. He was defeated and compelled to retire into Mysore territory by Sivaji.

† Mr. Jayanti Ramayya Pantulu has in his possession a silver plate grant of Sivaji, the great Mahratta ruler, recording the provision he made for the widow and the two sons of Sriranga III who is said to have died a fugitive 'in the west country.' The position of the widow and the sons was brought to the notice of Sivaji by their Vakil Venkaṭakrishnayya.

తోఁ దినభయము సంతోషంబుఁ బెనఁగొన
బ్రకటరోమాంచకంచుకితగాత్రుఁ
డై వచ్చి నెమ్మదిహరిఁ దల్చి నిద్రింప
డంబైన మణికిరీటంబుఁ దాల్చి

గీ. దివ్యభూషణములు దివ్యమాల్యంబులు
దివ్యగంధములును దివ్యవస్త్ర
ములును దాల్చి దివ్యమూర్తితోఁ గోదండ
పాణియైన రామభద్రుఁ డెదుట.

క. వచ్చుట నిల్చినఁ గనుఁగొని
యచ్చెరు వీరాజచటికి నరుదెంచుట యే
మిచ్చకుదలఁచుకనోయది.
యొచ్చెముపడనీక దానినొనఁగూర్పఁదగున్.

సీ. అనుచును దలపోయనంతనో చినవేంక
టాధిపనీవు వంపాధినాథు
డగు నీశు భజియించియరుదేరఁద్రోవను
బొడసూపినట్టియా భూమిభుజుఁడ
నేను నాపేరు నీకెఱిఁగింతుఁ గోదండ
పాణియా శ్రీరామభద్రుఁడండ్రు
మమ్ము భూజనులన్నమాట విన్నంతన
నిటల తటాగ్రసంఘటితహస్త

గీ. కమలుఁడై దండములఁ బెట్టి కనకపీఠ
మందు నాసీనుఁగాఁ జేసి యాగమోక్త
సరణిఁ బూజించి తత్పాదజలజములకు
భక్తిఁ బ్రణమిల్లి యిట్లని ప్రణుతిఁ జేసె.

గీ. అనుచు వినుతింప నారాముఁడాయె చిన్న
వేంకటపతి క్ష్మానాథపనుమునీదు
పుత్రుఁడగు పీకవేంకటభూవరునకు
నగ్రసుతుఁ డుద్భవిల్లు మదంశమునను.

మ. పరమప్రీతి జిల్లేళ్లనారప మహీపాలేశు సత్పుత్రిఁ దా
మరసాక్షిం దిరువేంగళాంబ నరసింహోదైకశూరుండు భా

సురధైర్యుండగు చిన్న వేంకటపతిక్షోణీంద్రుఁడు ద్వాహాన
య్య రమణ్బన్నగ రాజతిల్పుఁడు వివాహంబైన చందంబునన్.

మ. జననంబందిరి చిన్నవేంకట మహీశస్వామికిన్నందనుల్
ఘనచారిత్రుఁడు తిర్మలాధిపుఁడు సంగ్రామార్జునుండంచుభూ
జనసంస్తుత్యతఁగాంచు వేంకటపతిక్ష్మాజానియున్ధర్మవ
ర్తనగాంచు సిరంగరాయమనుజాధ్యక్షుఁడన్మువ్వురున్.

సీ. గోపాలమూర్తియా గోపాలభూపాల
చంద్రుఁడు తనదురాజ్యంబునకును
బట్టంబుఁగట్టిన బాహాబలస్ఫూర్తి
మెఱసిధర్మంబున ధరణినేలి
వర్ణాశ్రమంబుల వరుసతోనడపుచు
నీతిబాధలు లేక ప్రీతిజనులు
సంపదలను దేల సవనోత్సవంబులు
దఱచుగానూరూర జఱుగుచుండ

గీ. సకలనరనాయకులు గనుసన్న మెలఁగి
దనకు వేలూరు నిజరాజధానిగాఁగ
బరఁగెఁగడుఁ జిన్న వేంకటపతికుమార
రత్నమైనట్టి శ్రీరంగరాయమౌళి.

సీ. ధాటీనిరాఘాట ఘోటకోద్ధుతపాంసు
పటలంబు నల్లడఁబాఱఁజల్లి
బంధురతరగంధసింధురనికరశీ
కరమునిబ్బరముగఁ జిలికిచిలికి
వితతదోర్బల విజృంభిత యోధశరవర
దండాహతులఁజాల బెండువఱచి
వీరరసావేశ ఘోరసద్భటపద
ఘట్టనలనుజాపచుట్టువెట్టి

గీ. యుదయగిరికొండ వెలుఁగొందుచుండుకుతుప
శాహుబలదర్ప దవహుతాశనునినడఁచి
వినుతిఁగాంచెను సకలభూజనులచేత
రమ్యగుణహారి శ్రీరంగరాయశౌరి.

క. శ్రీరంగరాయశశిగో
బ్బూరికులుండైన వెంగళోర్వీశతనూ
జారత్నముఁ బాపమ్మన
పారవిభవమలరఁగా వివాహంబయ్యెన్.

సీ. మతిపోచిరాజుకులమండనుఁడగు వెంగ
భూనాయకాగ్రణి పుత్రికైన
రాఘవమ్మను బోచిరాజు వేంకటరాజు
తనయవెంగమ్మను ద్వాహమయ్యె
నాసతీత్రయమును ననురక్తితోసర్వ
ధర్మసహాయమై తగభజింప
నతిశయభోగభాగ్యాభివృద్ధినిఁజాల
రాణించి ధర్మమార్గప్రచారి

గీ. యనుచు విద్వజ్జనంబులు వినుతిసేయ
వెలసెనెంతయున సహాయ విక్రమార్కు-
డారవీటిపురాధీశుఁడైన చిన్న
వేంకటపతీంద్రు శ్రీరంగవిభుఁడుమిగుల.

క. ఇట్టిగుణాఢ్యులఁ గలతోఁ
బుట్టువులనురక్తిఁ గొలువఁబోరులరిపులన్
గొట్టిమనుమార్గచర్యకుఁ
బట్టగుచును వేంకటేశపార్థివుఁడలరున్.

సీ. రాజాధిరాజవీరప్రతాపాంకుఁడౌ
వేంకటపతిరాయ విభుఁడు వేడ్క-
నూరప కృష్ణక్షోణీశుసత్పుత్రి
నప్పలాంబను నమరాద్రిధైర్య
డనఘుండు పోచిరాజాన్వయుం డగు రఘు
నాథ రాజేంద్రునినందనలను
విమలసచ్చారిత్ర వెంగమ్మపద్మాయ
తాక్షిఁ గోనేటమ్మయననిరువుర

గీ. నొగివరించెను సతులను ముగురియందు
నశ్వినియునాదియగు తారకాళిలోన

మెఱుఁగియనురక్తిఁ గాంచు రోహిణివిధమున
నలరుఁబతిమన్ననల నప్పలాంబమిగుల.

క. వారిరువురు గనిరనఘుల
వీరాగ్రణి రామరాజవిభునిన్ శౌర్యో
దారుండనఁ దగుతిమ్మధ
గాగమణుని వేంకటాద్రి రాజబిడౌజున్.

సీ. కట్టించెనేరాజు గగనంబునొఱయని
రూపాఢ్య ప్రాగ్ద్వారగోపురంబుఁ
బెట్టించెనేనృప భిదురపాణిహృదిష్ట
మృష్టాన్నసత్రంబు నీశుఁగూర్చి
చేయించెనేపుణ్య శీలుండుద్విజులకు
వడుగులు పెండ్లిండ్లు కడుముదమునఁ
గావించెనేమహీకాంతుఁడుముప్పొద్దు
పంపాధిపతికి సపర్యభక్తి

గీ. దలచునేధన్యుఁ డాత్మను దనకుఁగలుగు
మానితైశ్వర్యమీశ్వరాధీనమనుచు
నతఁడుమనుజేంద్రమాత్రుఁడె యధిపమౌళి
రాయలాధిపు తిరుమలరాయమౌళి.

ఆ. ఆరవీటితిరుమలాధీశ్వరుఁడురామ
భద్రకథలఘుద్వవదనోఃర్చి
వరమభక్తినాప్రబంధంబు శ్రీవిరూ
పాక్షుపేరఁ జేసెనంకితముగ.

సీ. శ్రీరంగనాథుఁగవేరజాతటమున
మునుధర్మవర్మప్రార్థననొనఁ
నిలపినవైఖరిఁ మహీధరశ్రేష్ఠ
మైనకిష్కింధాభిధానదివ్య
నగభేదినైరమానాయకదేవశ్రే
మాంబుస్వరూపంబుననఘమూర్తి
యగుతుంగభద్రామహానదిమధ్యమ
శ్రీరంగమంచిర క్షేత్రమునను

గీ. క్రముకముఖభూజములమల్లికాప్రభృతిల
తాళిఁగలవనమును వేసియాయుపవన
సీమయందును శ్రీరంగధామునని చె
రాయలోర్వీశుతిరుమలరాయవిభుఁడు.

తే. పటుయశోనిధిచిన్న వేంకటపతీంద్ర
వీరవేంకటపతిరాయవిభుతిరుమల
నృపతిజిల్లెళ్ల కొండమహీవరాఖ్య
తనయులైనట్టికోనేటమనువరించె.

సీ. దుర్జయరాజన్య దోశ్శక్తులుడిగించి
సర్వసర్వంసహాచక్రభార
భరణదక్షతమహాప్రౌఢులౌ శ్రీకృష్ణ
రాయలునార్వీటి రామరాజ
తిరుమలరాయాది ధరణీనాయకులును
వారలదేవులు వసుధఁగీర్తి
గనరెయాకీర్తికిజననంబుపోషిత
కవిజనసన్నుతిగాదెయట్టి

గీ. కవిజనాధారవిఖ్యాతిఁగాంచిమిగులఁ
గవులఁబోషించి తన్నుతికబ్బములను
తింపవెలసెను నార్వీటితిరుమలక్ష
మావరేంద్రుకోనేటమ్మ మహినిమిగుల.

శా. దీనత్రాణుఁడు తిమ్మరాజమహిభృద్దేవేంద్రుఁడుద్యద్భుజా
నూనస్ఫారబలాహతాహితమహీశోత్సాహుఁడౌ పోచిరా
డ్భూనాథోత్తమరామరాజతనయన్ బూతాత్ముఁడిర్వేంగళాం
బానారీమణినగ్నిసాక్షిగను జేపట్టెం బ్రమోదాత్ముఁడై.

మ. అమరాహార్యసమానధైర్యుఁడరివర్గధ్వంసిసద్వైభవా
నిమిషేంద్రుం డగుతిమ్మరాజమణికోనేటమ్మ శ్రీరంగభూ
రమణున్ శ్రీచినవేంకటక్షితిపునిన్ రాజద్గుణాంభోనిధిం
బ్రమదంబొప్పఁగఁగాంచిరెంతయు బుధవ్రాతంబుగీర్తింపఁగన్.

తే. ఇట్లు సుతయుక్తమిలనుతికెక్కి-యనుఁగుఁ
దమ్ముఁడౌతిమ్మభూభర్తనెమ్మిఁగొలువ

రాజకులమణికోదండరామవిభుఁడు
డనరుఁగర్ణాటరాజ్యపదస్థుఁడగుచు.

విజయసీసమాలిక.

శ్రీమన్మహాసుధాధామవంశంబుర్వి
వినుతికెక్కఁగనుద్ధరించినట్టి
రఘురామమూర్తియా రామరాజక్షమా
పాలుండుజాంబూరి బైటమున్న
ఖండనభూమినిఁ బన్నినపగతుర
వారికినడచియపారశౌర్య
గరిమచేఁగరులను వారులఁబదాతులఁ
బారిగొనిజయలక్ష్మిఁ బొందెనట్టు
లాసనమనుపేర నమరినపురియొద్ద
మైసూరివారటు మాఱుకొనను
గణుతికెక్కిన గంధసింధురతురం
గమవీరభటనికాయములు పెక్కు
గలదళములవారిఁ దళవాయిమైనకు
మారయ్యచనుదెంచి పోరుఁదీర్ప
గనికరిఘటఁగన్న కంఠీరవేంద్రుని
కైవడిమిగులదుర్గర్వమెసఁగ
మేలైనకానరకోటతిమ్మయనవి
నీసుకృష్ణయకార్యనిపుణుఁడైన
మట్టివేంకటపతిక్ష్మాపాలుఁడాదిగాఁ
గలవారల్ చతురంగబలముతోడ
నిరుగడవెనుకముందఱఁద్రొక్కినడవంగ
ధరణీవరాహపతాకమెఱయ

* * *

జాఱగాఁగొనిజయభేరులు మ్రోయంగ
సైన్యంబులుభయపార్శ్వములఁగొలువ
విజశిబిరంబున నిండువేడుకఁదల
పూవువాడకసుఖంబునవసించి

ఢీలిసురౌఘమ్ములాశీర్వాదమొనరింపఁ
బ్రమదలు నీరాజనములొసంగ
రామరాజకులాబ్ధిరాకాసుధాకర
రాజాధిరాజ వీరప్రతాప
రాజమార్తాండసుత్రామసన్నిభ యష్ట
దిగ్గాజభయదారక తేజరాజ
పరమేశ యనుచును భటకవిగాయకుల్
వినుతింపనసదృశ విజయరమను

గీ. బొందెఁగడు శ్రీవిరూపాక్షు భూరికరుణ
స్థిరముగా నెంతయును దనుఁజేరనార
వీటిపురవంశ మణియార్యవినుతచరితుఁ
డైనకోదండరామరాయనరవరుఁడు.

98

TANJĀVŪRI ĀNDHRA RĀJULA CHARITRA.

This is an account of the Telugu Nāyakas of Tanjore who were the viceroys under the emperors of Vijayanagar, written in colloquial Telugu prose. It seems to have been one of the manuscripts of the Mackenzie collection.

When the great emperor Krishna Dēva Rāya was ruling in peace and prosperity in Vijayanagar after conquering the whole of the country extending from Cuttack to Cape Comorin, Chandraśēkhara Pāṇḍya and Vīraśēkhara Chōla were governing as his subordinates the Pāṇḍya and Chōla territories. Vīraśēkhara Chōla then made war on Chandraśēkhara, and having defeated him ruled over both the Chōla and the Pāṇḍya provinces. Then Chandraśēkhara fled to the emperor in Vijayanagar, and lodged a complaint against the Chōla for making war on him and driving him out of his kingdom. Then Krishna Rāya in great anger summoned his general Nāgama Nāyaka who is called Tōsēkhānā Adhikāri (officer of the treasury) and directed him to march against the refractory Chōla, and, after punishing him for his transgression, to reinstate the Pāṇḍya on his ancestral throne.

Nāgama Nāyaka marched against the Chōla. He defeated the Chōla and annexed his kingdom after executing him. Later he marched to Madura and drove out the garrison left at the

place by Vīraśēkhara Chōla. But he did not restore the Pāṇḍya kingdom to the rightful ruler, but instead began to rule it in his own name. He also established order there and brought under subjection many refractory places which had not rendered submission to any ruler for a considerable time. Once more the Pāṇḍya went to Vijayanagar and complained about the high-handedness of Nāgama Nāyaka. Krishna Rāya sent an order to Nāgama Nāyaka reprimanding him for his conduct, and directing him to give his kingdom back to the Pāṇḍya and return with his army.

But Nāgama Nāyaka wrote back in reply that the Pāṇḍya had till then no hope of bringing back all the parts of his kingdom under his control after having been reinstated; that he waited on saying he would be content with a maintenance pension till Nāgama had brought the whole province completely under subjection; and that, seeing the success of Nāgama, he had begun to covet his old kingdom and complain against Nāgama. Nāgama further wrote that if the kingdom were once more given to the Pāṇḍya the emperor would not be able to collect even the quit-rent from the province. He then proceeded to recount all his past services to the emperor, and said that he had spent a large sum of money out of his own wealth, in addition to the money belonging to the treasury, in conquering the province, and wound up by saying that he would not return before recouping all the money that he had advanced, from the revenues of the province. He also added that Chandraśēkhara was not the rightful heir of the Pāṇḍyas, but only an illegitimate son and that that was the cause of the previous war between him and the Chōla.

The emperor in great anger called out which of his generals would immediately march on Nāgama Nāyaka and bring him the rebel's head. Then Viśvanātha Nāyaka, the son of Nāgama, rose and offered his services. Upon that Krishna Rāya said that he could hardly believe that the offer was made in good faith and suggested that it was only a blind for the son to join the father in the revolt. Viśvanātha Nāyaka made protestations of good faith and said that he would never be faithless to the ruler whose salt he had eaten. He pointed out that the duty he owed to his emperor was far superior to the duty he owed to his own father. After getting the emperor's consent Viśvanātha marched against his father with his own contingent of 2,000 horse and 6,000 infantry without any addition from the emperor.

Having reached the territory of Madura he sent word to his father that the emperor had ordered him to behead him. But all the same he promised to get him excused if, at least then, he gave back the territory of the Pāndya and surrendered himself to him. Nāgama Nāyaka sent back in reply that it should make no difference to the emperor whether the Pāndya ruled in the province or himself, and that he was wrong in his order. Recounting the several acts of heroism of Viśvanātha, Nāgama Nāyaka sought to persuade him to join him saying that he had conquered the Pāndya country only for Viśvanātha's sake. Viśvanātha then sent back saying that he did not want the conquered kingdom and that, if he submitted to him quietly, he would beg the emperor to pardon him. If, on the other hand, he chose to fight, God would have no mercy on him and he could not win. At this Nāgama Nāyaka was greatly distressed and marched with all his army against Viśvanātha.

There was then fought a big battle between the forces of the father and the son in which the father was defeated and taken prisoner by the son. Viśvanātha was very glad that he had been able to capture his father alive, and placing him on an elephant safely guarded, proceeded towards the capital. He sent intimation to the emperor about his victory and of his father Nāgama being with him as prisoner.

The emperor Krishna Dēva Rāya was much pleased with the news and praised the high qualities of Viśvanātha Nāyaka in public court. He also said that Viśvanātha had done him very great service previously. Once he destroyed a wild bison that was advancing upon Krishna Rāya with a single stroke of his sword. He had also marched against foreign kingdoms and brought them under subjection. The emperor expressed his view that it was very sinful to keep such an able general in a subordinate position and wanted to make him the ruler of a feudatory kingdom.

Ten days after this Viśvanātha Nāyaka led his father prisoner into the court of Krishna Rāya. When the emperor spoke to Nāgama Nāyaka on his treachery he began by recounting how he had been appointed viceroy of the Pāndya country, and how he had spent vast sums of the imperial revenue and his own private money in bringing the kingdom to order.

When he offered the kingdom to the dispossessed Pāndya after killing the Chōḷa usurper the Pāndya said that he could not rule over so turbulent a province. Even then there was not perfect order throughout the country and several villages were not sending their revenues regularly to the treasury. The Pāndya then said

that he had no legitimate sons to succeed him as king, and that he would be content if Nāgama Nāyaka ruled the kingdom giving him adequate pension. But after Nāgama Nāyaka conquered the whole kingdom according to the agreement, the Pāṇḍya fled to the imperial court and made the complaint. When the Pāṇḍya heard this, he said that it was true that he had come to an agreement with Nāgama Nāyaka, and that he broke it only because the condition of his being allowed a decent position after the conquest was not properly fulfilled.

When the emperor expressed his anger at the Pāṇḍya for not stating the full facts earlier, Viśvanātha interceded on his behalf and begged the emperor not to be angry with the Pāṇḍya. Then the Pāṇḍya said that even then he had no objection to give over his kingdom to Viśvanātha Nāyaka according to the agreement. Then the emperor turned to Viśvanātha and expressed his profound satisfaction at his sense of duty in proceeding against his own father for the sake of the king, and bringing him to the court as a prisoner. He excused the faults of the father on the son's account, and gave them leave to return home for the day.

After they went home Viśvanātha begged pardon of his father for fighting against him for the sake of the king. He had his father anointed and made him wear new clothes, and after many charitable gifts fed a large number of Brahmans. Nāgama Nāyaka then showed his son the large amount of wealth that he had accumulated during his life-time, and asked him to take all. He said that the emperor would appoint him as viceroy over the Pāṇḍya country and directed him to spend the money in improving the temple of Mīnākshi and Sundarēśvara at the place, and in improving the productivity of the country by the construction of anicuts and irrigation canals.

Some days later the emperor summoned both the Pāṇḍya and Viśvanātha Nāyaka before him. He addressed the Pāṇḍya and asked him whether he still stuck to the agreement by which he gave the kingdom to Viśvanātha inasmuch as he had no legitimate heirs to succeed him. The Pāṇḍya replied that he had absolutely no objection to the procedure. He also said that even if he wanted to rule, he would not have a peaceful time of it in view of the hostility of the illegitimate successors of his predecessors who were at Tenkāśi, Śrīvilliputtūr and Rājapāḷaiyam. Then the emperor turned to Viśvanātha and said that he would appoint him as the viceroy of the Pāṇḍya country, i.e. (the master of the southern throne).

Viśvanātha Nāyaka then proceeded with a large army to his new viceroyalty. When he reached Madura and saw the fort and palaces of the place, he formed a very poor impression of them having come from the imperial headquarters. He then summoned before him his subordinates Ariyanāyakam Mudaliyar and Bisapākam Kēśavappa Nāyuḍu, the general, and directed them to re-build the fort of Madura with eight gates, and with Bhairava's bastions all round. He also ordered them to construct afresh the temples of Mīnākshi and Sundarēśvara. When they said that the projects would cost a very large sum which the treasury could not afford just then, and counselled him to be content with the old and modest building, he said that he would advance the money amassed by his father (Nāgama Nāyaka) and directed them to complete the works soon.

Viśvanātha Nāyaka maintained the status of the old Pānḍya king with very great consideration. As he was very old he lived for only a few months and died. Then Viśvanātha became the sole ruler of the Pānḍya and Chōla kingdoms, and governed them as a subordinate of the emperor at Vidyānagar (Vijayanagar).

The emperor Krishnadēva Rāya died sometime after this and was succeeded by his younger brother Achyuta Rāya. His queen was Tirumalamma. Her younger sister Mūrtyamma was married to Chevvappa Nāyaka. Achyuta Rāya appointed this Chevva as sole viceroy over the Chōla country which had till then continued along with the Pānḍya country in the viceroyalty of Madura. Now it was detached from Madura and placed under a separate viceroy. Chevva after taking charge of his new viceroyalty built many towers, manṭapas and compounds (prākāras) to the temples of Aruṇāchalam (Tiruvaṇṇāmalai) and Vṛddhāchalam. At the capital, Tanjore, he constructed the new Śivaganga fort and the large fresh water tank Śivappa Nāyani Gunṭa after his own name. He made extensive grants to many temples and ruled peacefully for a considerable period.

He was succeeded by his son Achyutappa Nāyaka who had as his general and minister the famous Govinda Dīkshita. He ruled the kingdom in peace and prosperity for a considerable period. His son Raghunātha Nāyaka succeeded him. He was a scholar in all the Śāstras and maintained all the dharmas of the kingdom. He constructed the Ramaswami temple at Kumbhakōnam and founded many new Agrahāras. He patronised many literary

works like Vijayavilāsa * and himself wrote works like the Rāmāyaṇa. Raghunātha ruled the kingdom in great glory.

His son Vijayarāghava Nāyaka succeeded him and made large additions to the forts of Tanjore and improved the palace. He began the construction of the four forts of Paṭṭukkoṭṭai, Ataṇḍāgy (Arantangi?), Reḷātalli (?) and Tiruppattūr on a single day and made them very strong. He built the towers, manṭapas and prākāras of the large temple of Rājagōpala at Mannārguḍi. At Māyūra (Māyavaram) and Madhyārjuna (Tiruviḍaimarudūr) he constructed manṭapas that could hold ten thousand people at the same time near the bathing ghats on the Kaveri. He also made many munificent grants to other institutions. Every day before 1 yāma (9 o'clock) he used to feed 12,000 Brahmans in his kingdom and himself eat after that.

He used to go from his palace at Tanjore to the temple of Śrīrangam which was 3 āmaḍa (30 miles) distant daily. He had 50 changes of Boyees on the road and used to start early morning at sunrise and return after worshipping the God after 16 ghaḍis (12·24 o'clock).

Once Chokkanātha Nāyaka, the ruler of Madura, sent his relatives and agents (Sthānāpatis) to his court with presents of cloth and jewels to request from Vijayarāghava Nāyaka, the hand of one of his daughters. They told Vijayarāghava that the relationship between the two families was no new one and had continued from the time of Raja Pedda Vīrappa Nāyaka to that of Tirumala Śauri (Tirumala Nāyak). Vijayarāghava was very angry at the request since the grandfather of Chokkanātha (Tirumala Sauri) who had married Achyuta Raghunāthamma of the Tanjore house (probably sister of Raghunātha Nāyaka and daughter of Achyutappa) stabbed her for simply telling her husband that his new-built palace was not to be compared with her father's palace. The Tanjore royal family thereupon resolved that from that time there should be no more marriage relations between the two houses. Vijayarāghava wondered how the Madura sovereign could think of a marriage alliance with Tanjore in view of this previous action and dismissed the envoys with scant courtesy.

---

* Vijayavilāsa is an excellent Telugu poem written by the poet Chémakūra Venkaṭa Kavi and dedicated to Raghunātha who himself wrote the Rāmāyaṇa in Telugu. This was translated into Sanskrit once more by the lady poet Madhuravāṇi who lived at his court There was also a hall called Vijayavilāsam in the palace.

The extract given below carries the story so far. But the original continues it. Enraged at the insolent behaviour of Vijayarāghava, Chokkanātha Nāyaka ordered his commander of the troops (Daḷavāi) Venkatākrishnappa Nāyudu and the pēshkār (accountant) Chinnatambi Mudaliyar to proceed against Tanjore with an army. They concentrated all their troops at Trichinopoly and proceeded against the fort of Vallam which soon after fell into their hands. From Vallam they marched upon Tanjore and laid siege to the place. After sometime they were able to storm the fort and enter Tanjore. Then Vijayarāghava ordered his son Mannāru Dāsa whom he had for sometime imprisoned in golden chains to be released and brought before him. When he came before him both the father and son expressed regret for the past, and consulted as to what should be done. Mannār Dās said that in the actual circumstances of their position it was better to fight to the last without giving way. They prepared to fight to the death, and to prevent the enemy from triumphing and attaining his object after their deaths, ordered that on news of their deaths the harem should be blown up. The ladies of the harem approved of the step and awaited the signal.

Vijayarāghava and Mannār Dās with their few followers fought till all were killed. Just before the fall of Vijayarāghava one of his guards gave the signal and all the members of the harem were destroyed in the explosion or by stabbing each other with swords and daggers. Just before this tragic event one of the queens of Vijayarāghava gave her young son who was four years old, to a nurse with all her jewellery which was worth a very large sum, and allowing her to escape, commissioned her to bring up the child. Chokkanātha Nāyaka assumed rule over the whole territory of Tanjore and appointed his foster brother Aḷagiri as governor of the country. The nurse who had escaped with the prince Chengamala Dās went to Negapatam where she and the boy were both secretly maintained by a wealthy merchant who gave the boy a good education and made him a good gymnast. Hearing about this one of the members of Vijayarāghava's court, a Niyogi, Rāyasam Venkanna by name, went to Negapatam and secretly collected some followers who still remained faithful to the house of Vijayarāghava. Collecting about 200 of these he escaped with Chengamala Dās and the nurse to Bijāpur. There they sought the assistance of the Sultan of Bijapur to reinstate Chengamala Dās once more as ruler of Tanjore. Just before leaving for Negapatam, Rāyasam Venkanna had commissioned

some of the courtiers of Aḷagiri the ruler of Tanjore, to create hostilities between him and his master Chokkanātha of Madura.

Soon there arose some disputes between Chokkanātha and Aḷagiri and the former was waiting for an opportunity to proceed against his subordinate. Rāyasam Venkanna and Chengamala Dās after escaping to Bijapur concluded an agreement with the Sultan to make Chengamala Dās the ruler of Tanjore. The Sultan appointed Ekojee, the son of his Minister Shahji to lead the expedition against Tanjore. He marched with his army against the kingdom of Tanjore and first reduced the fort of Ayyampet. After its fall there was a severe battle between the forces of Aḷagiri and Ekojee in which Aḷagiri was completely defeated. He fled with the remnants of his troops to Tanjore. From there he wrote a supplicating letter to his former master the Nāyak of Trichinopoly for assistance and begged to be excused for his past wrongs. But Chokkanātha did not send any assistance. The troops of Ekojee approached the fort of Tanjore and were erecting batteries for its siege. Aḷagiri suspecting some treachery among his own followers within the fort, left the place with a few followers one night and escaped by way of Ariyalūr to the territory of Mysore.

On hearing of the flight of Aḷagiri, Venkanna arranged for the triumphal entry of Chengamala Dās and Ekojee into Tanjore, and made preparations for Chengamala Dās' coronation. The forces of Ekojee retired to Kumbhakōnam after the coronation, on receiving very substantial remuneration for their services and getting guarantees for the amounts that were due to the Sultan of Bijāpur to defray the expenses of the expedition. But soon there arose a dispute in the court of Chengamala Dās on his appointing the rich merchant of Negapatam who had protected him in his youth as his minister and commander-in-chief, a post to which Rāyasam Venkanna himself aspired. Being disappointed he escaped to Kumbhakōnam where Ekojee was with his troops and induced him to proceed against Chengamala Dās and become the ruler himself. Ekojee was unwilling at first.

But while these negotiations were going on news came that that Sultan of Bijāpur was killed in battle with Aurangazeb and his territories occupied. On hearing the news Ekojee made bold to proceed against Tanjore. But Rāyasam Venkanna had already written to Chengamala Dās that in spite of his remonstrances Ekojee was marching against Tanjore and advised him to escape from the fort, the best course that could be adopted in the

circumstances. He wrote that they might regain Tanjore on a favourable opportunity. The young Raja of Tanjore and his minister were in great fear and escaped to Ariyalūr by night; and Ekojee was able to capture Tanjore at very little cost. Rāyasam Venkanna by his ability brought the whole kingdom firmly under Ekojee and restored order in the territory.. But Ekojee and his friends thought that Venkanna was a dangerous servant considering how faithlessly he had acted to his former masters Aḷagiri and Chengamala Dās. They suspected that he might act in the same deceitful manner towards Ekojee and wished to keep him under restraint. But Venkanna came to hear of this in time and escaped secretly from Tanjore blaming his own genius. Thus Tanjore finally came under the Mahratta dynasty.

తంజావూరి యాంధ్రరాజులచరిత్ర.

ఆదిలో కృష్ణరాయలవారు కటకం మొదలుకొని కన్యాకుమారిదాకా దేశం లోపరుచుకొని సుఖసత్కథావినోదంతో విజయనగరములో రాజ్యం యేలుతూవుండగా, మధురలో చంద్రశేఖరపాండ్యుడున్నూ తంజావూరులో వీరశేఖరచోళుడున్నూ రాయలవారికి వశవర్తులై రాజ్యం చేస్తూవుండిరి. ఆలో తంజావూరు వీరశేఖరచోళరాజు బలాత్కారంగా మధుర చంద్రశేఖరపాండ్యున్ని జయించి ఆ రాజ్యం యావత్తు కట్టుకొని యేలసాగెను. అందువల్ల చంద్రశేఖరపాండ్యుడు యెత్తుపడి విజయనగరం రాయలసముఖానకు వచ్చి జరిగినవర్తమానం విన్నవించుకుంటూ "మాదగ్గిర కప్పం పుచ్చుకొని మమ్ము ఆజ్ఞలో నడిపించుకొని వస్తూవున్నారు. లోకంలో 'దుర్బలస్య బలం రాజా' అని న్యాయం వున్నది. మాకు గతియేమి ఆజ్ఞాపిస్తారో ఆలా నడుచుకొంటున్నాము. మాకు దిక్కు మీరుగాని మరియెవరూ లే"దంటే అప్పుడు రాయలవారు ఆ మాటలు విని ఆగ్రహపడి తమ తోశేఖానా అధికారి అయిన నాగమనాయని పిలిపించి దక్షిణరాజ్యం యావత్తూ మీ తోశేఖానాకు అడమానం వున్నదిగదా! యిట్లా వుండగా పాండ్యుడి రాజ్యం చోళుడు బలాత్కారంచేసి కట్టుకోవడ మేమిటి? మీరే సైన్యసమేతంగా పోయి ఆ దుష్టుడైన వీరశేఖరచోళరాజును తగినట్టు శిక్షచేయండి ఈ పాండ్యరాజుకు యథాప్రకారం రాజ్యం యిప్పించండి. చోళరాజ్యం జప్తీచేసి సర్కారు యిలాకాలో మనుష్యులను వుంచి మీ జమాబంది అక్షం

మాత్రం మీరు తీసుకొని తిరిగి రండి అని ఆజ్ఞాపించిరి. అప్పుడు పాండ్యరాజును తోడుకొని నాగమనాయనివారు దళసమేతంగావచ్చి వీరశేఖరచోళుణ్ణి శిక్షచేసి ఆ రాజ్యం తనవశం చేసుకొనిరి. తర్వాత మధురకు పోయి చోళుడు వుంచివున్న ఠాణాలను తరమగొట్టిరి. కాని రాయలవుత్తరువుప్రకారం పాండ్యుడికి యివ్వక ఆ రాజ్యమున్నూ తానే అపహరించుకొని అనేక దినములనుండి పాండ్యుడికి స్వాధీనంగాని గ్రామాలు యావత్తూ ఆజ్ఞలోనికి తెచ్చుకొని స్వతహాగా రెండు రాజ్యాలు యేలుకుంటూ వుండిరి. అప్పుడు పాండ్యరాజు తిరిగి విజయనగరం పోయి రాయలవారి దగ్గర "మీరయితే మాకు రాజ్యం యావత్తు కట్టియిస్తామని నాగమనాయనివారిని అంపించినారుగాని ఆయన చోళరాజును కొట్టి ఆ రాజ్యం పాండ్యరాజ్యం రెండూ తానే కట్టుకొన్నాడు" అని ఫిర్యాదు చేసుకొన్నంతలో రాయలవారు నాగమనాయనిపేరను ఆజ్ఞ వ్రాయించిరి. పాండ్యరాజ్యం పాండ్యుడికి పట్టం కట్టమంటే నీవు అపహరించుకొన్నావు. నిన్ను ఆ విధంగా రాజ్యమేలడానికి మేము అంపించలేదు. గనుక యీ ఆజ్ఞ చూస్తూనే చంద్రశేఖరపాండ్యుడికి పట్టం కట్టి అతి త్వరగా నీవు లేచి రమ్మని వ్రాయించినారు. అప్పుడు నాగమనాయనివారు బదులువ్రాసినదేమనగా—ఈ గ్రామాలు యావత్తూ జాగ్రత్తచేసేటప్పటికి నేను అనేక ద్రవ్యం ఖర్చుచేసినాను. ఈ పాండ్యుడు ఇంతకులోనయినను మీదగ్గిరకి రారాదా! ఇంత అరాచకంగా ఉన్న రాజ్యం మనకు స్వాధీనానకు గాదని ఇదివరదాకా ఊరికే ఉన్నాడు. ఇప్పుడు చోళరాజును కొట్టి రాజ్యం కట్టడంకాకుండా అరాచకంగా ఉన్న రాజ్యంకూడా స్వాధీనంలోనికి తేవడం చూచినాడు. ఇంతకు మునుపు రాజ్యం నాకు స్వాధీనానకు గాదు. మీరు యావత్తు కట్టుకొని నాకు అన్నవస్త్రాలకు మాత్రం జరిగిస్తే చాలును అని చెప్పుకొంటూ ఉండేవాడు ఇప్పుడు అతనికి ఆశపుట్టింది. అయితే నేమాయెను. అతనికి రాజ్యం ఇస్తే నగరికి నోఘారూకలుకూడా రావు.

మరిన్ని ఇతను పాండ్యవంశం అని చెప్పుకోవడంమాత్రమే కాని జాతికి తక్కువ. దాసి కొమారుడు. రాజ్యం ఇతనికి అర్హంకాదు గనుకనే చోళరాజు కట్టుకొని యితణ్ణి వెళ్ళగొట్టినాడు. దూరంగా ఉన్నాము గనుక ఈ జాతినీతులు మనకు తెలియలేదు. ఇంతకు నేను బహుదినములు తమ కొలువు కొలిచినాను. ఇక కొన్నిదినములు అయినా సుఖపడవద్దా! ఇదిగాక అనేక ద్రవ్యం యీ సంస్థానంమీద పెట్టి

యింతమాత్రం రాజ్యం స్వాధీనంలోనికి తెచ్చినాను. నా అర్థం యావత్తు రాబట్టుకొని నేను వస్తానుగాని అంత స్వంతం నేను వచ్చేది లేదు—అని సమాచారం వ్రాసి అంపించినంతలో రాయలువారికి బహు కోపం వచ్చింది. నాగమనాయడు మా ఆజ్ఞకు తప్పి నడచినాడు గనుక ఆతని తల మీరు ఎవరైనా తేగలరా అని అడిగెను. అప్పుడు నాగమ నాయని కుమారుడు విశ్వనాథనాయనివారు లేచి రాయలవారి సమక్షానికివచ్చి, నాకు ఉత్తరువిస్తే తెస్తానని అన్నారు. అప్పుడు రాయలవారు 'మీ తండ్రిగారి దగ్గరకు మీరుకూడాపోయి కలుసుకోవడానికి ఆజ్ఞ అడుగుతారా" అని ఆక్షేపిస్తే అప్పుడు విశ్వనాథనాయనివారు "ఎక్కడయినాకద్దా? ఏలినవారి సొమ్ము తింటూవున్నాము. స్వామికార్యం ప్రధానంకాని తండ్రి ఎక్కువకా'దని అన్నారు. అప్పుడు సరకారు రాణువ అక్కర లేకుండా తన యొప్పటి బలం రెండు వేల గుఱ్ఱాలతో ఆరువేల కాల్బలంతో మధురసీమకువచ్చి తండ్రిగారి వద్దికి సమాచారం అంపించిన వయనం ఏమంటే—మీరు రాయలవారి ఆజ్ఞకు తప్పినడచినారు. మిమ్మును తలకొట్టి తెమ్మని ఉత్తరువు అయింది. అయితే నేమాయెను. ఇప్పుడయినా పాండ్య రాజ్యం పాండ్యునికి పట్టంకట్టి మీరు లేచివస్తే రాయలవారితో చెప్పి మాపు చేయిస్తాను రండని సమాచారం అంపిస్తే తిరుగా నాగమనాయనివారు తన కుమారుడివద్దికి కబురు అంపిన వైనం—రాయలవారిసట్టున నీవు సమస్తరాజ్యాలు సాధించినావుగదా ఇదిగాక నేనున్నూ చాలా రాజ్యం సాధించినాను. రెండు మూడు మారులుపోయిన సంస్థానంనిలువబెట్టినాము. నీవు ఎంత మెహన్నతుచేసినా ఆ ఘనత నన్ను చెందవలెను గాని మరిఒకటికాదు. రాయలు విశ్వాసంకలిగినవాడే గనుక అయితే పాండ్య రాజ్యం ఉన్నప్పుడు దాసి కొమారుడు అనుభవిస్తే ఆయనకు వచ్చిందేమి? మనం అనుభవిస్తే రాకపోయిందేమి! నిన్ను బహు తపస్సుచేసి కన్నాము. ఏకపుత్ర విషయము; కాబట్టి నిష్కర్షగణంగా నాతో ఎందుకు యుద్ధంచేస్తావు? ఇంతకూ ఈ వ్యాజ్యం కట్టడం నీకొఱకు త్తంగాని వేరే లేదు. తమతోకస్మరి సమాచారం అంపిస్తే తిరుగా విశ్వనాథనాయనివారు తండ్రిగారికి సమాచారం అంపించినవయనం ఏమంటే—స్వామికార్యానికి తప్పినడిచినారు గనుక మీరు తండ్రులు కారు నేను కొమారుణ్ణికాను. మీరు సంపాదనచేసిన రాజ్యమున్నూ నాకు అక్కరలేదు. తిన్నగా వస్తిరా ప్రభువారి సముఖానికితీసుకొని

పోయి ప్రాణాలకి భయం లేకుండా చేయిస్తాను. అథవా ఒకవేళ యుద్ధం చేసినా గెలిచేపాటి బలము మీకు భగవంతుడు ఇవ్వడు. నా మనస్సులో ప్రతిజ్ఞ యేవిధంగా చేతనూ మిమ్ము తీసుకొనిపోయి రాయలవారియెదుట పెట్టడమే అదే సకలసామ్రాజ్యాలు ఏలడం గనుక తండ్రి అని విచారించను—అని సమాచారం అంపించినంతలో నాగమనాయనివారు బహు కష్టపడుతూ అన్నమాటలు—నేను ఈ కొమారుడు కలుగవలెనని బహు తపస్సుచేసి విశ్వనాథస్వామివారిని ప్రార్థించినందుకు నామీద కత్తియెత్తే కొమారుడు కలిగినాడు. ఈ కొమారుడు బ్రతికినా సరే చచ్చినా సరే అని తన తాలూకు రాణువ యావత్తు కూర్చుకొని యుద్ధానికి వచ్చెను. అప్పుడు ఘోరయుద్ధం అయింది నాగమనాయనివారు కొమారునికి చాలక వోడిపోయి దొరికినారు. దొరకగానే విశ్వనాథనాయనివారు ఇంతమాత్రం ప్రాణాలతోను దొరికినారు నునం చేసిన తపస్సుయొక్క బలం అని అంబారీమీద యెక్కించి చుట్టు తన పారా కడాయించి తీసుకవస్తూ ముందు అతిత్వరగా తమ తండ్రిగారికిన్ని తనకున్నూ అయినయుద్ధమున్నూ ఆయన దొరకినదిన్ని తాను ఖయిదు చేసి తీసికొనివస్తూవున్నదిన్ని సమాచారం వ్రాయించి అంపించిరి. నాటికి రాయలవారు కచ్చేరికి గొప్ప సేనానాయకులను పిలిపించి సెలవిచ్చినమాటలు నాగమనాయని మీదికి దండు ఎత్తమంటే ఎవ్వడు మాచేత అయ్యేపనికాదు మీరుచూచి ఉత్తరువు ఇస్తే అన్యాయముగాపోయి చచ్చిపోతామని అంటిరిగదా! విశ్వనాథనాయడు స్వామికార్యంచోట తండ్రిని చేయించినపని చూచినారుగదా! అని ఆయన వ్రాయించి అంపించిన జాబులు చూపించినంతలో కూర్చున్న సభయావత్తు ఆశ్చర్యపడి స్వామి! అతను మనుష్యులలో పరిగణన అయిన వాడుకాడు. కేవలం విశ్వనాథస్వామే అని సభవారు అంతా స్తోత్రం చేసిరి. రాయలవారు యిరుభుజాలు పొంగి, యింతటి బంటును మనం ఏలినాముగదా అని సంతోషపడి అందరు ఉండగా అన్నమాటలు—విశ్వనాథనాయడు మనుష్యులలో పరిగణన అయిన వాడుకాడు అని మీరుచెప్పిన మాటలేని బుద్ధి ఆయనమన కొలువుకింద ఉంచుకోవడానికి యోగ్యుడయిన మనిషికాడు. ఇక ఆయనచేత కొలువుచేయించితే మనకు దోషంవస్తుంది మనతోను సమంగా సింహాసనాధిపత్యానికి యోగ్యుడు. ఇదిగాక అపవిదున్న పోతును నరికినవాడున్ను వరాయిదేశపు రాజుల దేశం కట్టుకొన్నవాడున్ను అయి రెండుమాట్లు సంస్థానం నిలిపినాడు. గనుక ఆయన వచ్చినతరువాత యెకటాడనయినా

రాజ్యంయిచ్చి మనతో సమంగా వుంచవలెను అన్నారు. అప్పుడు సభ
వారు అంతా విన్నపంచేసినమాటలు—స్వామీ విశ్వనాథనాయనివారికి
రాజ్యం అపేక్ష ఉంటే తండ్రిగారివద్దికి పోయినప్పుడు ఇద్దరు ఒకటిఅయి
ఆ రాజ్యముకట్టుకొని మనమీదికికూడా దండుఎత్తితే ఎదురు పోజాలకపో
దుము. ఆయన కేవలం స్వామివారియొక్క అంశముగనుక తెపచోట
బహు విశ్వాసముగా అంత కార్యంచేసుకొని వస్తూవున్నారు. తమరు
సర్వజ్ఞమూర్తులుగనుక తమకు తెలియనిదేమి ఉన్నది! అని విన్నపంచేసి
నారు. మరి పదిదినములకు విశ్వనాథనాయనివారు తండ్రిని తీసుకువచ్చి
రాయలవారియెదుటను నిలవబెట్టెను. రాయలవారు నాగమనాయన్ని
చూచి ఇంత విశ్వాసఘాతంచేసినావని అడిగితే అప్పుడు నాగమనాయని
వారు విన్నపంచేసినమాటలు—పాండ్య రాజ్యం మీ తండ్రిగారు మా
యొక్క తోసేఖానామీదను తనఖాయిచ్చినారు. నాటనుంచి అనేకద్ర
వ్యం నష్టపెట్టుకొన్నాము. ఇవిగాక ఇప్పుడు చోళరాజునుకొట్టి పాం
డ్యరాజుకు రాజ్యం యిమ్మని సెలవు ఇచ్చినారు. ఆ యుద్ధంలో ఇక్కడ
నుంచి తమరు ఇప్పించి అంపించిన అర్థంకాకుండా ఇంకా అనేక అర్థం
కర్చుఅయింది. ఇట్లా బహుశ్రమపడి చోళుణ్ణికొట్టి పాండ్యరాజ్యం యి
తనికి పట్టంకట్టించి పోతాము అంటే, ఈ పాండ్యుడు అన్నమాటలు—
చోళరాజును కొట్టడానకు తమవేగనుక సాధ్యపడినది. లేనట్టయితే ఎన్న
టికి స్వాధీనానికి రాకపోను ఇప్పటికిన్ని రాజ్యం అరాచకంగాను ఎవరి
గ్రామాలువారు అనుభవిస్తూ మనకు స్వాధీనానికిరాక ఉన్నారు. చోళ
రాజు మమ్ము అన్యాయంచేసి రాజ్యంకట్టినాడన్న పేరుమాత్రమేగాని
ఆయనకూ ఈ గ్రామాలు యావత్తు స్వాధీనానికిరాలేదు. ఇంతకు మా
యొక్క శత్రువునుకొట్టినారు. ఇదేపదివేలు ఇదిగాక నాకున్ను సం
తానములేదు. ఉన్నవారు అంతా ఉంపుడుదాని కొడుకులు నాజీ
వం ఉన్నంతవరకూ మర్యాదగా జరుపుతూ నాకు అన్నవస్త్రాలకుమాత్రం
యిచ్చి నాపగవాడయిన చోళరాజుకు మాత్రం చెందనివ్వక నాపేరుగా
మీరే పలుకుంటూ ఉంటేచాలునన్నాడు. అప్పుడు ఈ రాజ్యాలు యా
వత్తు బహు అరాజకముగా ఉన్నవి. బహుధనం వ్యయముచేసి రాజ్యం
బందోబస్తుచేసినాను. ఇప్పుడు మీదగ్గిరికి ఫిర్యాదుకువచ్చినాడు. అని
వారికి తమకు జరిగినకార్యాలన్ను, తమకు వ్యయంచేసిన అర్థమున్ను రాయ
లవారికి తెలియబరచిరి. రాయలవారు చూచి అప్పుడు పాండ్యుణ్ణి
పిలిచి "నీవుచాలా పెద్దమనిషివని, నీమాటబహునిబద్ధి అని, మేము నమ్మి

కొని యింతమస్తస్తుచేసి అంపించినాము. ఈ సంగతులు నిజమగునా కాదా? అని అడిగితే నిజమే నేను అన్నది కద్దుగాని నా శరీరం ఉన్నంతవరకు మర్యాదగా గడుపుమన్నాను. అందుకు అట్లాగు అయింది గనుక ఫిరియాదుకు వచ్చినానని అంటె మునుపు ఇట్లా చెప్పరాదా అని బహుకోపము చేసిరి. అప్పుడు విశ్వనాథనాయనివారు రాయలవారిని మనవి పూర్వకంగా పాండ్యుడిపై గర్వితం లేకుండా మాట్లాడవలెనని మనవిచేసుకొంటే విశ్వనాథనాయనివారి మాటలు చెల్లించిరి. అప్పుడు తిరుగ రాయలవారిని చూచి పాండ్యుడు అన్న మాటలు—నేను ఇతని కొమారుడు విశ్వనాథనాయనివారికి రాజ్యం వ్రాసియిచ్చినాను. నేను ఇప్పటికి ఆమాట తప్పలేదు. రాజ్యం విశ్వనాథనాయనివారికి పట్టంకట్టితే బహు సంతోషం. అన్నంతట విశ్వనాథనాయనివారిని ప్రభువువారు చూచి మీ తండ్రిని ఖయిదులో తెచ్చిపెట్టి దర్బారైనా తండ్రి అన్నమాట విచారించక, స్వామికార్యం ప్రధానం చేసుకొని తలకొట్టుతానని అన్నావు గనుక నిన్ను చూచి మీ తండ్రి చేసిన తప్పు క్షమించినాము. ఈ దినం ఇంటికి పొమ్మని ఆజ్ఞాపించినారు. అప్పుడు నాగమనాయనివారికి కయిదు విడిపించి, ఇంటికి తీసుకొని వచ్చి యికమీరు తండ్రులు నేను కొమారుణ్ణి ఇంత పర్యంతం నేను మీకు శత్రువను అని అనేక విధాలను తండ్రిగారిని వేడుకొని స్నానంచేయించి, నూతన వస్త్రములు కట్టబెట్టి, అనేక దానధర్మములు చేసి ఆ మరునాడు అనేక బ్రాహ్మణ భోజనములు చేయించి తండ్రి కొమాళ్లు బహు యిష్టంగా వుండిరి. నాయనివారు కొమారుణ్ణి చూచి నీవు రాజాంగం చేస్తూ ఉండవలెనని యింత పనికి ఒప్పుకొన్నానే గాని వేరు కాదు. ఇక నేను పరలోక సాధనం చూచుకొంటాను. నాకు ఇక కావలసినది యేమి వున్నది కనుక? నేను సంపాదన చేసిన అర్థం యీ వస్తువున్నది. అంతా తీసుకో ఇది గాక నీకు రాయలవారు రాజ్యం ఇస్తారు. మర్యాదగా కాపాడుకొస్తున్నగా, కొమారుడు మీరార్జించిన అర్థం నాకు అక్కరలేదు. మీరే దానధర్మములు చేసుకొని పరలోక సాధనం చూచుకొండని అన్నారు. అందుకు నాగమనాయనివారు ఎకరడనము నా కర్మా! బహుదినములు తపస్సు చేసి కన్నందుకు నీకు ఇంత మాత్రం అర్థమయినా పెట్టకపోతే బాగావుండదు అని తను పెద్దలు సంపాదన చేసిన అర్థమున్నూ ఇది గాక తాము సంపాదన చేసిన అర్థమున్నూ కొమారునికి కనుపఱచిన తలో విశ్వనాథనాయనివారు కన్నులు తిరిగి యింత అర్థం ఎట్లా సంపాదన చేసినారో తెలియదు అని ఆశ్చర్యపోయిరి.

నాగమనాయనివారు కొమారుణ్ణిచూచి తీక్షగా అన్నమాటలు—పాండ్య రాజ్యంలో మధురలో మీనాక్షిసుందరేశ్వరస్వామివారి దివ్యస్థలం ఉన్నది. ఆ మీనాక్షిదేవి ప్రత్యక్షదైవంగనుక నాకు ఒకనాటి రాత్రి స్వప్నంలో నీ కొమారుడు విశ్వనాథనాయడు నా సన్నిధానాన ఉంచి రాజ్యమంతా ఏలడానికి బహుయోగ్యుడు అని చెప్ప ఉన్నది. ఈ అర్థ మంతా తీసుకొనిపోయి పాండ్యదేశములో దేవస్థానాలున్నూ, ఇంకా పల్లకు రాతికట్లున్నూ కట్టి అనేక ధర్మాలు చేస్తేనాకు పరలోకం కలుగుతుంది. అని అన్నారు తర్వాత రాయలవారు విశ్వనాథనాయణ్ణి పాండ్యుణ్ణికూడా పిలిపించి ప్రత్యేకం పాండ్యుడితోను అన్నమాటలు—నీకు ఉంపుడు దాని కొమారుడు ఒకడు మాత్రం ఉన్నాడుగాని తగిన సంతానం లేదు గదా! విశ్వనాథనాయనివారికి దేశం ఇవ్వడం బహుసమ్మతి అని ఆయన పేరట కిర్వాసియిచ్చి ఉన్నావు. అది సత్యతమా అని అడిగినారు. అప్పుడు పాండ్యుడు అన్నమాటలు— నాకుసర్వథా దేశం అక్కరలేదు. ఒక వేళ నేను దేశం కావలెనని కోరినా చోళరాజు నన్ను ప్రాణంతో నిలవ నివ్వడు. ఇదిగాక, మా తండ్రి తాతల ఉంపుడు సంబంధాలకుపుట్టిన వారు శ్రీవిల్లిపుత్తూరు, తెంగాశి, రాజాపాళియం ఆ స్థలములలో ఉన్నారు. వారుగన్ను తలమాపరచ్యరు. నా మనాయనివారు అన్ని స్థలములు సాధించినారుగాని ఆ అయిదుస్థలములు మాత్రం సాధించలేక పోయినారు. వారు పంచపాండవులని పేరు ఎత్తిపున్నారు. ఇంతకు నా పగవాళ్లు అయిన చోళరాజుకు ఈ పాండ్యులకు మాత్రం రాజ్యం ఇవ్వక విశ్వనాథనాయనివారు ఏలుకుంటేనాకు పరమసంతోషం. ఇప్పుడు రక్షించడానికి విశ్వనాథనాయడు నాకు తండ్రివంటివాడు. అనగా అప్పుడు రాయలవారు విశ్వనాథనాయనివారిని పిలిచి పాండ్య రాజ్యానికి పట్టం కట్టుతాము. మాకు సమంగా దక్షిణసింహాసనాధిపతివి గా ఉండుమని ఆశీర్వచనం చేసి అడవి మహిషాన్ని ముక్కలుగా నరికి దుర్గకు బలి ఇచ్చినావు పరాయిదేశపురాజులు సంస్థానంమీదికి వచ్చినపుడు హీనబలంతోనుపోయి వారిని సంహారంచేసి సంస్థానం నిలువబెట్టినావు. ఇదిగాక మీ తండ్రిగారు పోయి మమ్ములను లక్ష్యంచేయక ఆజ్ఞ నిరాకరిస్తే స్వామికార్యమే ఎక్కువ అని పట్టితెచ్చి ఎదుట పెట్టి తలకొట్టుతానని అన్నావు. ఇంత మేలు నీవు చేసినప్పుడు, నిన్ను మన్నిస్తే మాకు దైవం సహాయము కాదు. లో వయిగం నీవు రెండు మూడు పనులు చేసి మాదయ సంపాదనచేసుకొన్నప్పుడు నీకు రాజ్యం మాతో సమంగా కల్పిస్తామని అన్నాము. ఇది

గాక ఈ రాజ్యం నీ పరంగా ఉంటేనేకాని నగరికి తోఫా రూకలుకూడా రావు. యిక నీవు పాండ్య రాజ్యానికిపోయి దేశబందోబస్తుచేస్తేనే గాని అనుకూలం కాదు. గనుక త్వరగా వెళ్లి దక్షిణ సింహాసనాధిపతి విక్రమని సమాధానపరిచినారు. అంతట విశ్వనాథనాయనివారు దుర్గ మహాలక్ష్మినితీసుకొని మధురకు వెళ్లేటప్పుడు తమ సేనఅంతా ఇచ్చి బహు సంభ్రమంగా అంపించినారు. విశ్వనాథనాయనివారు అక్కడవిచ్చేసి మధురసీమనున్నూ పాండ్యకోటనున్నూ చూచేటప్పటికి రాయసంస్థానం చూచిన కన్నులకు ఏమీరాణించక అరియనాయకం మొదలారిని విసపాకం కేశవప్పనాయన్ని యిద్దరిని పిలిపించి యీ కోట మాకు ఉండడానికి అనుకూలం కాదు. మధుర చుట్టు భైరవుడి బురుజులున్నూ, ఎనిమిదిద్వారాలున్నూ కలిగినకోట, మీనాక్షీదేవికోవిల, సుందరేశ్వరస్వామివారి కోవిల కట్టించవలెను ఉత్తరవుచేసినారు. అప్పుడు అరియనాయకం మొదలారిన్ని కేశవప్పనాయడున్నూ మనవిచేసిన వయినం—ఇంతపనికి మనదగ్గిర బొక్కసంలో అర్థం లేదు. ఇప్పుడు ఇంకలో ఇమిడివుంటే మరికొన్నిదినములు జరిగినతర్వాత మీచిత్తంవచ్చినట్టు పనిచేస్తామని అన్నారు. అందుకు బహుకోపంచేసి మా తండ్రిగారు సంపాదనచేసిన అర్థం వున్నది. తెప్పిస్తాము ఇందువల్లను పని అవుతుంది. అనిచెప్పి ఆధనంతో ఆ ఘనకార్యములు సాగించినెరవేర్పించెను. వెనుకటి పాండ్యరాజును విశ్వనాథనాయనివారు ఎంతో గవురవంతో నడిపిరి. వృద్ధుడు గనుక ఆయనకొన్ని మాసములకు స్వర్గస్థుడాయెను. విశ్వనాథనాయనివారే చోళరాజ్యం పాండ్యరాజ్యం రెండు రాజ్యాలూ తమమేలుబడికింద పెట్టుకొని విద్యానగరం రాయలవారికిలోనుగా పరిపాలనం జరుపుతూవుండేవారు.

ఆ విధంగా కొన్ని సంవత్సరములు గడచిన తర్వాత శ్రీకృష్ణదేవరాయల తమ్ముడు అచ్యుతదేవరాయలవారు రాజ్యానికివచ్చిరి. ఆయన భార్య తిరుమలమ్మ ఆమెచెల్లెలు మూర్తిమ్మను వివాహమాడిన చెవ్వప్పనాయనివారికి అచ్యుతదేవరాయలవారు స్త్రీధనంగా చోళరాజ్యం దయచేసి, పట్టాభిషిక్తుణ్ణిచేసి, కావలసిన వస్తువాహన సామగ్రినిన్ని యిచ్చి అక్కడకు పంపించిరి. చోళదేశానికి ప్రత్యేకంగా నాథుడు లేనందువల్ల విశ్వనాథనాయనివారినేగాక స్వజనంగా అక్కడ మరివొకరినికూడా యేర్పాటుచేయవలెననే తలంపుతో అచ్యుతరాయలవారు ఈ విధముగా

చేసెను. ఉవ్వప్పనాయడు అక్కడ విశ్వనాథనాయనివారికి సొందివున్న రాజ్యం అధీనంలోనికి తెచ్చుకొనెను. ఆయన అరుణాచలంలోను వృద్ధాచలస్థలంలోను అనేక గోపురప్రాకారమంటపాలు నిర్మించి తంజావూరులో శివగంగకోటకట్టించి తనపేర శివప్పనాయని కుంట అని తటాకంత్రవ్వించి దేవాలయ బ్రహ్మాలయాలకెంతో విశేషముగా స్థితులుకలుగచేసి బహుదినములు రాజ్యమేలెను. అటుతరువాత అతని కుమారుడు అచ్యుతప్పనాయడు గోవింద దీక్షితులకు దళకర్తప్రధానిక మిచ్చి బహుకీర్తిచంద్రుడుగా చోళదేశమందు అనేక అగ్రహారాలు దేవాలయ బ్రహ్మాలయాదులైన అనేక ధర్మాలు కలుగజేసి చాలకాలం రాజ్యమేలెను.

తరువాత అతని కుమారుడు రఘునాథరాయడు సకల శాస్త్రములయందును మహాప్రవీణుడయి సకల ధర్మములు విచారించి కుంభకోణమందు రామస్వామిగుడికట్టించి ఎన్నో అగ్రహారములు తటాకములు కలుగజేసి విజయవిలాసం మొదలయిన అనేక గ్రంథములు అందుకొని రామాయణం మొదలయిన గ్రంథాలు రచించి మహా ప్రసిద్ధుడుగా బహుదినాలు రాజ్యమేలెను. ఈయన కుమారుడు విజయరాఘవనాయడు పట్టాభిషిక్తుడై రాజ్యానికివచ్చి తంజావూరుకోట బలపరచి నగరు విస్తారముగా హెచ్చించెను. అతంగాడి, పట్టుకోట, రేళాతల్లి, తిరుపత్తూరు. ఈ నాలుగు కోటలున్ను ఒక మహూర్తమందే ఆరంభించి రాతికోటలుగా కట్టించెను. మన్నారుగుడిలో రాజగోపాలస్వామికి గోపురమంటప ప్రాకారములు విస్తారము నిర్మించెను. మాయూరమందు మధ్యార్జునమందు కావేరిస్నానఘట్టములలో పుష్యమంటపాలు పదివేల ప్రజవుండేటట్టు విశాలముగా కట్టించెను. అనేక దేవాలయబ్రహ్మోత్సవములకు నిరంతరస్థితి కలుగజేసెను. ఆయన ప్రతిదినము ఉదయమయిన జాములోగా పన్నెండువేల బ్రాహ్మణ్యానికి షడ్రసోపేతముగా జ్యేష్ఠాంశమిప్పించి తరువాత తాను భోజనముచేస్తూవుండేవాడు.

* * * * *

అని మొదలు ఆ స్వామి అమ్మవార్ల సన్నిధికి పోయేటందుకు తంజనగరానికిన్ని శ్రీరంగానికిన్ని ఉన్నదూరం మూడామడకున్ను యాభయి

బోర్ల బోయీలను నిరంతరం తపాల ఉంచిరి. విజయరాఘవనాయని వారు ప్రతిదినం నాలుగు గడియలుముందే లేచి సూర్యోదయ సమయోంముగా స్నాన జపపూజలన్ని తీర్చుకొని ఆతపాలమీద శ్రీరంగానికిపోయి స్వామి దర్శనంచేసుకొని పదహారోగడియకు తిరిగివచ్చి భోజనముచేసేవారు. ఈ విధముగా మహాభక్తితో నడుస్తూవుండగా కొన్నిదినాలకు పిమ్మట రాజాచొక్కనాథ నాయనింగారు తమ వివాహార్థముగా తంజావూరి రాజావిజయరాఘవ నాయని వారివద్దకి తమ బంధువులను స్థానాపతులనుకూర్చి వారి భేటికి యోగ్యమయిన వస్త్రభూషణాదులున్ను ఇచ్చి అంపించిరి వారున్ను వచ్చి భేటిచేసికొన్నందున విజయరాఘవనాయనివారు వచ్చిన వర్తమానమేమి అని అడిగిరి. వారున్ను "మాయేలిన స్వామివారు తమ వివాహానికి కన్యకార్థము దేవర సముఖాన మనవి చేయవలసినదని అంపించగా వచ్చినాము. రాజా పెద్ద వీరప్ప నాయనివారు మొదలుకొని రాజా తిరుమలశౌరిగారివరకున్ను నడచివచ్చిన సంబంధముగాని నూతన చుట్టరికముగాదు గదా! దేవరవారు దయచేసి శుభవార్త ఉత్తరువు చేయవలె" అని అడిగినందుకు రాజా విజయరాఘవ నాయనింగారు మహాకోపముతో "ఇంతైనా భయంలేక కన్యకను ఇమ్మని అడుగవచ్చినందుకు తగిన శాస్తి చేయవలెను. గతమే వీరి పితామహులైన తిరుమల శౌరికి మా అచ్యుతరఘునాథమ్మగారిని పట్టమహిషిగా వివాహం చేసినాము. ఆతడు క్రొత్తగా నగరికట్టించి మా అచ్యుత రఘునాథమ్మ గారికి కనుగొలిపించినప్పుడు ఆమె హాస్యముగా, తమతండ్రి నగరికి సమానంరాదని ఒకమాట అన్నందుకు సహింపు లేక బాకుతో పొడిచినాడు. ఆ సమాచారం విన్నప్పటి మావారందరు ఇటువంటి దుష్కార్యులకు తెలియక వివాహంచేస్తిమి ఇకమీద వారికి మనకు సంబంధములే అక్కర లేదని ప్రతిజ్ఞ చేసినారు. ఇట్లా జరిగివుండగా తిరిగీ సంబంధంకావలెనని యే బుద్ధితో మాదారి మావద్దకి మిమ్మను పంపించినారు" అని వారు కొంచుకవచ్చిన భేటి వస్తువులు అంగీకారంచేయక వారికి బత్తెం భరణం విచారించక "మరేమయినా వేరు పనులు కలిగితే మా వద్దికి రావచ్చును. ఇటువంటి పనులు కోరి యికమీదవస్తే తగిన ఆజ్ఞ చేయింతు"మని ఉత్తరువిచ్చి కోటకు బయట కొంచుకొనిపోయి విడవమని సేవకులకు ఆజ్ఞాపించినారు. ఆమేరకు కోటకు బయట కొంచుపోయి విడిచినారు.

99

ŚIVATATTVARATNĀKARA.

[*By Keḷadi Basava.*]

Kallōla V, Taranga VIII.—After recounting the achievements of Bhadrabhūpāla of Keḷadi this work proceeds to narrate the story of his successors. Bhadra taught his nephew (elder brother's son), Doḍḍa Sankaṇṇa Nāyaka, the science of polity (Rājanīti) essential for kings, and installing him as his successor, died soon after. Doḍḍa Sankaṇṇa Nāyaka ruled his kingdom to the entire satisfaction of his subjects. Then the Governor of the Jambūradēśa, Virūpaṇṇa by name, withheld the tribute of his province from the Vijayanagar emperor and was evincing signs of hostility. Doḍḍa Sankaṇṇa Nāyaka defeated him and brought him as a prisoner before the emperor. Highly pleased with his conduct, the emperor invited him to go to the capital and live at court, leaving the kingdom in charge of his younger brother. He obeyed the command and was living at the capital. Soon after, he had two sons whom he named Rāma Rāja and Venkaṭappa Nāyaka respectively. The emperor was pleased when he found that Sankaṇṇa Nāyaka named his son after himself. He added the districts of Hoḷē Honnūr, Māsūr and Bēlmallūr to his governorship, and gave him permission to return to his province. He returned to his brother and lived there for a short period. When the Portuguese (Parangis), became hostile, the emperor summoned Sankaṇṇa Nāyaka once more for service. Placing him and his troops under the orders of his relative Viṭṭhalarāja he sent them against the Parangis (Portuguese) of Goa.* The two generals completely defeated the Portuguese, and, capturing the Governor of Goa, brought him a prisoner to the emperor. For this achievement the emperor presented him with the town of Mahādēvapura. He afterwards returned to his province and lived there. After a time he resolved on going

